GOVERNMENT OF ANDHRA PRADESH
A B S T R A C T

STATE ACTS – Telugu translation of certain State Acts – Publication of State Acts in the Andhra Pradesh Gazette Part IV-C-Extraordinary as Authoritative Text – Orders - issued.

- - - -

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
సంక్షిప్తి

అధికార భాష – రాష్ట్ర చట్టములు – కొన్ని రాష్ట్ర చట్టముల తెలుగు అనువాదము – ఆంధ్రప్రదేశ్ గెజెటు అసాధారణ సంచిక భాగము 4-సీలో తెలుగులో ప్రాధికార పాఠముల ప్రచురణ – ఉత్తరువులు – జారీ.

న్యాయ(డి) శాఖ

జి.ఓ.యమ్.యస్.నెం. 29 **తేదీ: 08-07-2021**

ఉత్తర్వు:

ఈ క్రింది అధిసూచనను ఇంగ్లీషు మరియు తెలుగు భాషలలో ఆంధ్రప్రదేశ్ గెజెటులో అసాధారణ సంచికలో ప్రచురించవలెను. ఈ అధిసూచనకు గల అనుబంధములో పేర్కొనిన రాష్ట్ర చట్టముల యొక్క తెలుగు అనువాదములను ఆంధ్రప్రదేశ్ గెజెటు అసాధారణ సంచిక భాగము 4-సీలో ప్రచురించవలెను.

అధిసూచన

ఈ అధిసూచనకు గల అనుబంధములో పేర్కొనిన రాష్ట్ర చట్టముల యొక్క తెలుగు అనువాదములు తెలుగులో ప్రాధికారిక పాఠములుగా భావింపబడుటకుగాను ఆంధ్రప్రదేశ్ గెజెటు అసాధారణ సంచికలో ప్రచురించుటకై ఆంధ్రప్రదేశ్ అధికార భాషా చట్టము, 1966 (1966లోని 9వ చట్టము) యొక్క 6వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద, ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు ఇందుమూలముగా ప్రాధికారము ఇచ్చుచున్నారు:

అనుబంధము

1. ఆంధ్రప్రదేశ్ అసైను చేయబడిన భూముల (అంతరణల నిషేధ) (సవరణ) చట్టము, 2020 (2020లోని 31వ చట్టము).
2. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ భూమి (వ్యవసాయేతర ప్రయోజనాల కొరకు మార్చు) (సవరణ) చట్టము, 2020 (2020లోని 32వ చట్టము).
3. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి కార్పొరేషన్ చట్టము, 2020 (2020లోని 33వ చట్టము).
4. ఆంధ్రప్రదేశ్ ఆర్థిక బాధ్యత మరియు బడ్జెటు నిర్వహణ (సవరణ) చట్టము, 2020 (2020లోని 34వ చట్టము).
5. ఆంధ్రప్రదేశ్ చేపల మేత (నాణ్యత నియంత్రణ) చట్టము, 2020 (2020లోని 35వ చట్టము).
6. ఆంధ్రప్రదేశ్ చేపపిల్లల పెంపకపు (నాణ్యత నియంత్రణ) (సవరణ) చట్టము, 2020 (2020లోని 36వ చట్టము).
7. ఆంధ్రప్రదేశ్ పశువుల మేత (తయారీ, నాణ్యత నియంత్రణ, అమ్మకము మరియు పంపిణీను క్రమబద్ధము చేయు) చట్టము, 2020 (2020లోని 37వ చట్టము).
8. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ కౌన్సిలు చట్టము, 2020 (2020లోని 38వ చట్టము).
9. ఆంధ్రప్రదేశ్ మత్స్య విశ్వవిద్యాలయ చట్టము, 2020 (2020లోని 39వ చట్టము).
10. ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను (రెండవ సవరణ) చట్టము, 2020 (2020లోని 40వ చట్టము).
11. ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను (మూడవ సవరణ) చట్టము, 2020 (2020లోని 41వ చట్టము).
12. ఆంధ్రప్రదేశ్ వృత్తులు, వ్యాపారములు, ఆజీవికలు మరియు ఉద్యోగములపై పన్ను విధింపు (సవరణ) చట్టము, 2020 (2020లోని 42వ చట్టము).
13. ఆంధ్రప్రదేశ్ జూదముల (సవరణ) చట్టము, 2020 (2020లోని 43వ చట్టము).
14. ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనముల (రెండవ సవరణ) చట్టము, 2020 (2020లోని 44వ చట్టము).
15. ఆంధ్రప్రదేశ్ వినియోజన (నెం.4) చట్టము, 2020 (2020లోని 45వ చట్టము).

(ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారి ఉత్తర్వు మేరకు మరియు వారి పేరిట)

వడ్డాది సునీత,
ప్రభుత్వ కార్యదర్శి (ఎఫ్ఎసి),
న్యాయ, శాసన వ్యవహారములు
మరియు న్యాయపాలన, న్యాయశాఖ.

ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరు, ముత్యాలంపాడు, విజయవాడ.
ఈ అధిసూచనను ప్రచురించవలసినదిగాను మరియు ఇది
ప్రచురించబడిన గెజెటు తేదీ, భాగమును, ప్రచురించబడిన
గెజెటు సంఖ్యను ఈ శాఖకు తెలుపవలసినదిగాను కోరడమైనది.

సమాచార మరియు పౌర సంబంధాలశాఖ కమీషనరు, రెండవ అంతస్తు,
ఎన్టిఆర్ పరిపాలనా భవనము, పండిట్ నెహ్రూ బస్టాండ్, విజయవాడ.
శాసనసభ కార్యదర్శి, వెలగపూడి, అమరావతి.
కార్యదర్శి, వయోజనాభివృద్ధి, పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ, వెలగపూడి, అమరావతి.
ఎస్/సి

//ఉత్తర్వు మేరకు నకలు పంపడమైనది//

విభాగాధికారి